VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704420

సంపుటి 24 సంచిక 34 | విజయవాడ 10-5-74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పదండి ముందుకు

ఎన్ని ఇక్కట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో న్యాయమైన హక్కులకోసం చరిత్రాత్మకమైన సమ్మె జరుపుతున్న 17 లక్షలమంది సోదర రైల్వే కార్మికులకు మా విప్లవాభివందనాలు.

గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్, ఒంగోలు

రైల్వేల్లో రెండవరోజు శాంతియుతంగా సమ్మె

"అయ్యా అవకాశవాణిగారూ, సమ్మె విఫలమైందనీ రైళ్ళన్నీ నడుస్తున్నాయనీ ప్రకటిస్తున్నారు. బస్సులు అదనంగా నడపబడుతున్నాయని గూడా తమరే అంటున్నారు అదనపు బస్సులెందుకుసార్ మరి!'

న్యూఢిల్లీ, మే 9

దేశవ్యాపితంగా రైళ్ళరవాణాను స్థంభింపచేసిన రైల్వే ఉద్యోగుల సమ్మె నేడు రెండోరోజున ప్రశాంతంగా జరుగుతున్నది,

వివిధ ప్రాంతాల నుండి అందిన తొలి సమాచారం ప్రకారం రైళ్ళ రాకపోకలలో పెద్ద మార్పేమీరాలేదు. అయితే సమ్మెలో పాల్గొన్నారనే ఆరోపణ క్రింద 400 మంది రైల్వే ఉద్యోగులను సర్వీసునుండి బర్తరఫ్ చేశారు.

చిన్న పూర్తిగా స్థంభించిపోయిన రైల్వే సర్వీసులలో కొన్నింటిని ప్రారంభించేందుకు ప్రాంతీయ సైనిక యూనిట్లు యీ రోజు ఉదయం బొంబాయికివచ్చాయి.

అధికార వర్గాలు మాత్రం ఢిల్లీలో యీ రోజు పరిస్థితి మరింత క్షీణించిందని, అయితే యితర రైల్వేలలో సమ్మె పరిస్థితి మెరుగయిందని అంటున్నారు.

అలహాబాద్ నుండి అందిన సమాచారం ప్రకారం రైల్వేలలో కీలకమైన మొగల్ సరాయ్ వద్ద పని వరుసగా నేడు రెండవరోజు కూడ స్థంభించి పోయింది.

సిబ్బంది సమ్మెలో పాల్గొన్నందున మొగల్ సరాయ్ వద్ద ఆరు క్యాబిన్‌లను మూసివేశారు,

రైల్వే కార్యాలయాలను ఆక్రమించుకున్న సమ్మెదార్లను తొలగించేందుకు రెండు బెటాలియన్ల సరిహద్దు భద్రతా దళాలను విమానాలద్వారా మొగల్ సరాయ్‌కి పంపించారు

కమ్యూనికేషన్ల నిర్వహణకు సైన్యం

పశ్చిమ, మధ్య రైల్వేలలో టెలికమ్యూనికేషన్ల నిర్వహణకు సైన్యంలోని సిగ్నల్స్ విభాగం సిద్ధంగా వున్నది.

రెండవరోజులో ప్రవేశించిన రైల్వే కార్మిక సమ్మె సందర్భంగా యీ ఏర్పాట్లను చేసినట్లు బొంబాయిలో అధికార ప్రతినిధి చెప్పారు.

ఈరోజు 15 మంది మోటార్ మెన్ పనులకు హాజరయ్యారని, రెండు స్థానిక రైళ్ళను నిర్వహించామని మధ్యరైల్వే ప్రకటించింది. అయితే ఎప్పుడూ కిటకిటలాడే యీ రైళ్ళలో అతి తక్కువమంది ప్రయాణం చేసినట్లు ప్రత్యక్షసాక్షి చెప్పారు.

భుసావల్, నాగపూర్, జబల్పూర్ డివిజన్‌లలో గూడ్సు, ప్యాసింజర్ రైళ్ళ ట్రాఫిక్ యథావిధిగా వున్నదని అధికారి చెప్పారు.

అయితే సమ్మెలో కార్మికు లందరూ పాల్గొన్నారని, ఒక్క సర్వీసునుకూడ అధికారులు నిర్వహించలేకపోయారని కార్మికుల ప్రతినిధి తెలిపారు.

రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా ఒకరోజు సమ్మె జరిపిన మహారాష్ట్ర ఆర్. టి. సి. కార్మికులు పనులలో ప్రవేశించారు. అయితే ప్రయాణీకుల రద్దీ విపరీతంగా వున్నది. 10 నిమిషాలకు దొరికే బస్సు యిప్పుడు మూడు గంటలు వేచివున్నా దొరకటం లేదని బొంబాయి ఉద్యోగి చెప్పారు.

ఈలోగా రక్షణ నిబంధనల క్రింద బొంబాయిలో అరెస్టు అయిన రైల్వే ఉద్యోగుల సంఖ్య 1[illegible]7 కు పెరిగింది.

ఆఫీసులకు హాజరు శాతం తగ్గదల

దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వాణిజ్యసంస్థలలో ఉద్యోగుల హాజరు రెండవ రోజు కూడా బాగా తగ్గిపోయింది.

స్థానిక రైళ్ళు లేనందున ఉద్యోగులు తమ పనులకు హాజరుకాలేక పోతున్నారు.

30 మంది తొలగింపు

మధ్యరైల్వేలో యిప్పటికి 30 మంది ఉద్యోగులను బర్తరఫ్, 300 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశామని బొంబాయిలో అధికార ప్రతినిధి చెప్పారు.

మధ్యరైల్వేలో 19 మంది ఉద్యోగులను బర్తరఫ్ చేశారు. 38 మందికి కోర్టు శిక్షలు విధించింది. 1476 మందిని అరెస్టు చేశారు.

రిజర్వుబ్యాంక్ క్లియరింగ్ హౌస్ మూత

రిజర్వు బ్యాంక్ సిబ్బంది, కార్యాలయా

(మిగతా 2వ పేజీలో)

సంప్రతింపుల ద్వారానే పరిష్కారం

పార్వతీకృష్ణన్ పత్రికా గోష్ఠి

మద్రాసు, మే

రైల్వే కార్మికుల కోర్కెలను మధ్యవర్తి తీర్పుకు సమర్పించాలని చేసిన సూచనను జాతీయ రైల్వేమెన్స్ పోరాట సమన్వయ కమిటీ సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్, ఎం. పి., నేడు తిరస్కరించారు.

దక్షిణ భారతదేశంలో రైల్వే కార్మికుల పోరాటాన్ని సమన్వయ పరచేందుకై ఇచ్చటికివచ్చిన శ్రీమతి కృష్ణన్ లోగడ కార్మికుల సమస్యలపై అనేకసార్లుమధ్యవర్తితీర్పులు, నిర్బంధ మధ్యవర్తి తీర్పులు, ట్రిబ్యునళ్ళ [illegible] జరిగి పోయినవని ఆమె అన్నారు. కార్మికుల, ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా సంప్రతింపుల ద్వారా ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపట్ల తమకు విశ్వాసం కలదని ఆమె అన్నారు. మాజీ రైల్వే మంత్రి శ్రీ కె. సంతానం రెండురోజులక్రితం రైల్వేకార్మికుల కోర్కెలను మధ్యవర్తి తీర్పుకు సమర్పించవలసిందిగా సూచించారు

ప జర్మనీలో వచ్చే వారం నూతన ప్రభుత్వం

బాన్, మే 9

ప్రస్తుత ఆర్థిక మంత్రి హెల్మట్ నాయకత్వాన పశ్చిమ జర్మనీలో వచ్చే వారం నూతన ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది.

నేడు ప్రతిపక్షాల సమావేశం

న్యూఢిల్లీ, మే 9

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపు ఉదయం ప్రతిపక్షనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.

సమావేశం ఎజెండా నిర్ణయించక పోయినా రైల్వేసమ్మెపై చర్చకు ప్రాధాన్యత యివ్వబడుతుందని యు. యన్. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తరపున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య గతరాత్రి ప్రొద్దుపోయిన తరువాత ప్రతిపక్ష నాయకులకు ఆహ్వానాలు అందచేశారు.

ఈ సమావేశానికి జగ్‌జీవన్‌రామ్, చావన్, స్వరణ్‌సింగ్, ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ హాజరవుతున్నారు.

సమావేశానికి పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రిఓంమెహతాకూడాహాజరవుతాయ

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, మే 9

రైల్వే సమ్మె ఫలితంగా ఏర్పడిన తీవ్ర పరిస్థితి, రైల్వే కార్మికులను క్రూరమైన దమనకాండకు గురి చేయడం, ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం, వగైరా పరిస్థితుల మూలంగా కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి వచ్చిందని మార్క్సిస్టు సభ్యులు శ్రీ సమర్ ముఖర్జీ అన్నారు.

నేడు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై 10 గంటల చర్చను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సంప్రదింపులద్వారా రైల్వే సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం బొత్తిగా ఆసక్తి కనబరచడం లేదని బలాబలాలను తేల్చుకునేందుకు ఆయత్తపడుతున్నదని ఆయన విమర్శించారు,

సమస్యా పరిష్కారానికి అనువైన వాతావరణాన్ని సృష్టించే నిమిత్తం ప్రభుత్వం వెంటనే రైల్వే కార్మికులను, నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తన సొంత ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను కాలరాయడానికి ఈ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ ఇంత పెద్దఎత్తున సైన్యాన్ని, స. ఆర్. పి. పి, భద్రతా దళాలను రంగంలోకి దింపలేదన్నారు.

ప్రభుత్వం బలాబలాలను తేల్చుకోవటానికి సిద్ధపడిందని ఇందులో ప్రభుత్వం గెలవనే గెలిస్తే దేశంలో ట్రేడ్‌యూనియన్ ఉద్యమమూ, ప్రజాతంత్ర ఉద్యమమూ అణగారిపోతాయని శ్రీ సమర్ ముఖర్జీ హెచ్చరించారు.

తొలి వార్తలు

రైల్వే సమ్మెను పురస్కరించుకొని ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేటిమధ్యాహ్నంగం 3.00 లకు చర్చ ప్రారంభమైంది.

శ్రీ జ్యోతిర్మయిబాసు (మా) పై తీర్మానాన్ని ప్రవేశపెడుతుండగా, ప్రతిపక్షాలకు చెందిన 50 మంది సభ్యులు తమ సీట్లవద్ద వున్నారు.

రైల్వే సిబ్బందితో జరిపిన సంప్రతింపులలో పరిష్కారానికి రాలేకపోయినందుకు, వారిపట్ల చెడుగా వ్యవహరించినందుకు కాను అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నానని ఆయన తన తీర్మానంపై వివరించారు.

మార్క్సిస్టుపార్టీ, జనసంఘ్, సిండికేట్, కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు నోటీసులు యిచ్చారని అంతకుముందు స్పీకరు తెలిపారు. జ్యోతిర్మయిబాసు ప్రథమంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

అవిశ్వాస తీర్మానంపై వెంటనే చర్చ ప్రారంభించాలని శ్రీమతి ఇందిరాగాంధీ కోరిన పిమ్మట చర్చ ప్రారంభమైంది. రాత్రి 1.00 గంటవరకు చర్చ కొనసాగింపబడుతుంది.

ప్రణాళిక సంఘ సమావేశం వాయిదా

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన నేటి సాయంత్రం జరగవలసిన ప్రణాళిక సంఘ సమావేశాన్ని వాయిదా వేశారు. లోక్ సభలో అవిశ్వాస తీర్మానంపై జరుగుతున్న చర్చ కారణంగా ఆ సమావేశం వాయిదా వేశారు.

రామావతార శాస్త్రి అరెస్టు

పాట్నా, మే 9

కమ్యూనిస్టు పార్లమెంట్ సభ్యులు శ్రీరామావతారశాస్త్రిని, యీరోజు కార్మికుల నుద్దేశించి ప్రసంగిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.

దానాపూర్ వద్ద సమ్మె చేస్తున్న కార్మికుల నుద్దేశించి ప్రసంగిస్తుండగా శ్రీ శాస్త్రిని, మరో యూనియన్ నాయకుడిని అరెస్టు చేసినట్లు అధికారయుతంగా తెలుస్తున్నది.

రైళ్ళ రాకపోకలకు ఆటంకం కల్పిస్తున్న రైల్వేనాయకులను చిన్న కతిహార్ వద్ద అరెస్టు చేశారు.

గోపీనాథన్ అరెస్టు

మద్రాసు, మే 9

దక్షిణ రైల్వే కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ కె. గోపీనాథన్‌ను అంతరంగిక భద్రతా చట్టం క్రింద నేడు పోలీసులు అరెస్టు చేశారు.

ఇంటర్ పరీక్షలు వాయిదా

హైదరాబాద్, మే 9

ఈ నెల 13వ తేదీన ప్రారంభంగావల్సివున్న ఇంటర్ మీడియట్ పరీక్షలు తిరిగి తెలియచేసేవరకు వాయిదా పడినాయి.

ఈ విషయాన్ని నేడిక్కడ విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు తెలియచేస్తూ రైల్వేకార్మికుల నిరవధికసమ్మె మూలంగా పరీక్షలు వాయిదా వేశామని అన్నారు.

పరీక్షలు వాయిదావేయడానికి జూనియర్ కాలేజి టీచర్ల సమ్మె బెదిరింపు కారణమనేదాన్ని ఆయన నిరాకరించారు.

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత: 105.4 ఫారన్‌హీట్ డిగ్రీలు.

కుమారన్, మహేంద్ర అరెస్టు; హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 9

ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. కె. కుమారన్‌ను, ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్రను నేడిక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

నేటి సాయంత్రం ఇక్కడ 74 ట్రేడ్ యూనియన్లు, సర్వీసు సంస్థలు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించడానికి ఆయత్తమవుతున్న సందర్భంగా వారిని అరెస్టు చేశారు.

సికిందరాబాద్‌లోని అంబర్ టాకీస్ ఎదుట బహిరంగసభ జరుపుకునేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

అనుమతి నిరాకరించినప్పటికీ వారు సభలో ప్రసంగించడానికి ప్రయత్నించగా అరెస్టు చేశారు.

ఆ ప్రాంతంలో పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.

కేంద్ర యూనివర్శిటీకి త్వరలో అనుమతి

శ్రీ వెంగళరావు వెల్లడి

న్యూఢిల్లీ, మే 9

హైదరాబాద్‌లో ఏర్పాటు చేయదలచిన కేంద్ర యూనివర్శిటీకి ఈ నెల ఆఖరులోగా కేంద్ర ప్రభుత్వ అనుమతి లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ అన్నారు.

శ్రీ వెంగళరావు నిన్న నేడు ఇక్కడ ప్రధానితోనూ ఇతర కేంద్ర మంత్రులతోనూ ఆ విషయమై చర్చించారు.

రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, మే 9

పార్లమెంటులో చట్టంఆమోదించబడిన అనంతరం ఈ విద్యాసంవత్సరంలో హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం ప్రారంభిస్తారు.

మొదట కొన్ని కోర్సులతో కేంద్ర యూనివర్శిటీ ప్రారంభమవుతుందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ఆయన ఢిల్లీలో రెండు రోజులపాటు కేంద్ర నాయకులతో చర్చించి నేడు హైదరాబాద్ తిరిగి వచ్చారు.

కేంద్ర యూనివర్శిటీ ఏర్పాటుకు అవసరమైన బిల్లు రూపొందించబడి సిద్ధంగా వున్నదని అయితేరాష్ట్రపతి ఆమోదముద్రతో నోటిఫికేషన్ జారీచేయవలసి వున్నందున ఆ బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశాలలోనే ప్రవేశపెట్టేందుకు వీలుండదని శ్రీ కృష్ణారావు అన్నారు.

వచ్చే సమావేశంలో తప్పకుండా ప్రవేశపెడతామని కేంద్రవిద్యామంత్రి తమకుహామీ యిచ్చారని చెప్పారు.

ఈలోగా కొన్ని వివరాలు సేకరించేందుకు స్పెషల్ ఆఫీసరును ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసే విషయమై కేంద్రం యోచిస్తున్నదని తెలిపారు.

ప్రధానికి టెలిగ్రాం

హైదరాబాద్ మే 9

రైల్వే కార్మిక సమస్యపై వెంటనే జోక్యం చేసుకుని సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ వై. వి. కృష్ణారావు (రాష్ట్ర లెజిస్లేచర్ కమ్యూనిస్టువక్ష నాయకులు), శ్రీ వి. శ్రీకృష్ణ (అసెంబ్లీలో కమ్యూనిస్టుపక్ష నాయకులు), డాక్టర్ రాజబహదూర్ గౌడ్ (ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు) శ్రీ జి. ఎల్లమందారెడ్డి (రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు) శ్రీ ఎహెచ్. రాజేశ్వరరావు, (ప్రదేశ్ కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి) శ్రీమతి వరలాదేవి (రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి) నేడు ప్రధానికి సంయుక్తంగా టెలిగ్రాం పంపారు.

రాష్ట్రంలో పలుచోట్ల రైల్వే కార్మికులపై జరుగుతున్న దమనకాండను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.

డ్యూటీలో చేరవలసిందిగా ఉద్యోగులను బెదిరిస్తున్నారని తెలిపారు.

మే 15న దేశ వ్యాపితంగా సార్వత్రిక సమ్మె: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

న్యూఢిల్లీ, మే 9

సమ్మెపోరాటం కొనసాగిస్తున్న రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా మే 15 న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జరుపవలసిందిగా మొత్తం కార్మికవర్గానికి కేంద్ర ట్రేడ్ యూనియన్లు నేడు పిలుపు యిచ్చాయి.

కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధుల సమావేశం ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే అధ్యక్షతన జరిగింది.

రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ కమిటీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు., భారతీయ మజ్దూర్ సంఘ్ యు. టి. యు. సి.(రెండుపక్షాలు), హెచ్. యం. యస్, హెచ్. యం. ఎ. ప్రతినిధులు హాజరయ్యారు.

తీవ్రమైన నిర్బంధకాండకు పాల్పడుతూ రైల్వే ఉద్యోగుల సమ్మెను అణచివేయడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని సమావేశం ఖండించింది.

ప్రభుత్వం రైల్వే కార్మికులకేగాక, మొత్తం శ్రామికవర్గానికి కార్మికోద్యమానికి సవాల్ విసిరిందని సమావేశం అభిప్రాయపడింది

ప్రభుత్వం పాశవికమైన నిర్బంధకాండకు పాల్పడుతూ ప్రాథమికమైన ట్రేడ్ యూనియన్ హక్కులను నిరాకరించుచున్నప్పటికి కార్మికవర్గం చేతులు ముడుచుకు కూర్చోదని హెచ్చరించింది రైల్వే సమ్మె జరిగినంతకాలం ప్రదర్శనలు, సభలు జరిపి అరెస్టు అయినవారిని విడుదలచేసి సంప్రదింపులు ప్రారంభించాలని డిమాండ్ చేయవలసిందిగా శ్రామికవర్గానికి సమావేశం పిలుపు యిచ్చింది.

పరిస్థితిని సమీక్షించి కార్మికవర్గ తోడ్పాటును సమీకరించడానికి సమావేశంలో కేంద్ర ట్రేడ్ యూనియన్ సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి పి. రామమూర్తి (సి. ఐ. టి. యు.) డి. తెంగడి (బి. యమ్. యస్.) వై. డి. శర్మ (ఎ. ఐ. టి. యు. సి.) ఇంద్రజిత్‌సింగ్ (యు టి యు సి లెనిన్ సారణి) భగవాన్‌సింగ్ (యు.టి.యు.సి.) ఆర్. యస్. ప్రధాన్ (హెచ్.యం.యస్.) పి. పి. సింగ్ (హెచ్. యం. పి.) హాజరయ్యారు.

"మాతృశ్రీ"కి శ్రద్ధాంజలి

కరుణామయి, దీనజనబాంధవి, విశ్వాన్నదాయిని అని పేరుగాంచి అశేషమైన బంధుమిత్రులను, భర్తను, కుమార్తెను, కుమారులను కన్నబిడ్డలకన్న మిన్నగా చూచుకునే మమ్ములను అనాధ దుఃఖసాగరములో ముంచి 10-5-1962న దివికేగినదివ్యమూర్తి "మాతృశ్రీ" శ్రీమతి సుంకర పుష్పరాంబదేవిగారికి.

ఆఫీస్ అండ్ వర్కింగ్ స్టాఫ్.
కోరమండల్ సిరమిక్స్ కంపెనీ,
భీమడోలు — ప॥ గో॥ జిల్లా

* దేవికి పుష్పాంజలి *
సుంకర చంద్రమౌళీశ్వరరావు 10-5-74

అమ్మకు బాష్పాంజలి

మా నాన్నను, మమ్ములను నిరంతర దుఃఖసాగరములో ముంచి 10-5-1962 న అమరభూమి కేగిన అమృతమూర్తి మాఅమ్మకు

చంద్రా ముకుందరావు
ఉమాసోమశేఖరరావు
రమావెంకటేశ్వరరావు
వీరభద్రప్రసాద్
ఉమాలక్ష్మి
శాయిప్రసాద్.

20 వ అఖిలభారత చేనేత వారోత్సవ సందర్భంగా

"కోప్ ఫాబ్రిక్స్"

చేనేతవస్త్రాల రిటైల్ అమ్మకంపై ప్రభుత్వమువారిచే

10% ప్రత్యేక రిబేటు

మే 12 వ తేదీ నుండి 19వ తేదీ వరకు

(ఎనిమిది రోజులు మాత్రమే) అనుమతించబడినది

మా అన్ని విక్రయశాలల్లోను, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల విక్రయ శాలల్లోనూ యీ రిబేటు యివ్వబడును.

(సం॥) జి. సూర్యం, (బిజినెస్ మేనేజర్)

ఆంధ్ర చేనేత సహకార సంఘం లి., విజయవాడ-3.

తెలుగు చలన చిత్ర జగతిలో అపూర్వ సంచలనం సృష్టించిన చిత్రం!....

కృష్ణ సమర్పించు పద్మాలయా పిక్చర్స్ కృష్ణ నటించిన 100 వ చిత్రం

మొదటి 10 వారంలో రూ 18,46,179-00లు వసూలు చేసి, సరిక్రొత్తరికార్డు సృష్టించిన చిత్రం!

10 వ రోజు...

అల్లూరిసీతారామరాజు

సినిమాస్కోపు & ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి.హనుమంతరావు దర్శకత్వం: వి.రామచంద్రరావు B.A.(HONS) నిర్వహణ: జి.ఆదిశేషగిరిరావు B.Sc.

డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి* సంగీతం: ఆదినారాయణరావ్* రచన: త్రిపురనేని మహారథి

ఆంధ్ర: తారకరామా పిలింస్; సీడెడ్: నవభారత్ ఫిలింస్; నైజాం: శ్రీతారకరామా ఫిలింస్; మైసూరు: మూవీలాండ్ మూవీస్; తమిళనాడు.కేరళ.పాండిచేరి: ఆంధ్రా ఫిలిం డి.బ్యూటర్స్

విశాలాంధ్ర

1974 మే 10 శుక్రవారం

రైల్వే సమ్మెకు బాధ్యత ప్రభుత్వానిదే - 3

రైల్వేలో జరుగుతున్న విపరీతమైన దుబారా, దుర్వ్యయాలను తగ్గించితే ముఖ్యంగా గుత్త పెట్టుబడిదారీ వర్గాలకు అనేక రాయితీలు ఇచ్చే రవాణా విధానాలకు స్వస్తిచెబితే రైల్వేలు నేడు నష్టంతో నడువవలసిన అవసరం లేదని వేరుగా చెప్ప నక్కరలేదు.

రైల్వేబోర్డు అసమర్థ పాలనవలన ఈ విధంగా నష్టపడుతున్న సమయంలోనే భారత రైల్వేలు ఏ మేరకు అభివృద్ధి సాధించినా, అందుకు రైల్వే కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ప్రధాన కారణమని నిస్సంశయంగా చెప్పవచ్చు.

గత 20 సంవత్సరాలలోను భారత రైల్వేలో కార్మికుల ఉత్పాదక శక్తి గణనీయంగా పెరిగింది. ఈ విషయాన్ని తమ 1974 నివేదికలో రైల్వే అధికారులే అంగీకరించారు. 1950-51 నుండి 1972-73 నాటికి కార్మికుల ఉత్పాదక శక్తి 64 శాతం పెరగడంవలన టన్ను-కిలోమీటరుకు సరకు రవాణా 209 శాతం పెరిగింది.

ప్రయాణీకుల రవాణా 77.6 శాతం ఈ ఇరవై సంవత్సరాలలోను పెరిగింది. కాని ఇదే సమయంలో శాశ్వత కార్మికుల సంఖ్య 50 శాతం లోపుగా మాత్రమే పెరిగింది. రైల్వే వర్క్‌షాపులలో ఇంజన్లు, వాగన్లు, రైలుపెట్టెలమరమ్మతులపని పెరుగుదల నిష్పత్తితో పోల్చితే కార్మికులసంఖ్య పెరగలేదు సరికదా 9 శాతం తగ్గిపోయింది.

రైల్వేఅధికారులే ప్రకటించిన ఈ అంకెల వివరాలను బట్టి చూస్తే, గత 20 సంవత్సరాలలోను కార్మికులు ఎక్కువ శ్రమించి పనిచేశారు. ఎక్కువ గంటలు పనిచేశారు. ఎక్కువ ఉత్పత్తి పెంచారు. కాని వారి సంఖ్య పెరగలేదు. వారి పని భారం పెరిగింది.

ఈ 20 సంవత్సరాలలోను రైల్వే పనివారి వేతనాలు చాలా పెంచామని రైల్వే అధికారులు అంటున్నారు. కాని ఈ 20 సంవత్సరాలలోను జీవనవ్యయం ఎంత పెరిగిందో నిజ వేతనాలు ఎంత తరిగిపోయాయి? 1950-51లో రైల్వే కార్మికుని సగటు వేతనం రు. 105 నుండి 1971-72 నాటికి రు. 299 పైచిలుకు అంటే సుమారు 3 రెట్లు పెరిగింది. కాని ఇదే కాలంలో జీవనవ్యయం మూడింతలు పెరిగింది. (1949=100 ఉంటే 1973 నాటికి 300) అందువలన కార్మికుల నిజవేతనాలు 1951 లో ఎంత ఉన్నాయో ఈనాడు అంతే ఉన్నాయి. ఇది రైల్వే కార్మికులందరి సగటు వేతనం మాత్రమే. క్రిందితరగతుల కార్మికుల వేతనాలు చాలా హీనంగా ఉన్నాయి. ఉదాహరణకు రైల్వేల్లో అధిక సంఖ్యాకులైన 8 లక్షల మంది నాల్గవ తరగతి కార్మికులకు వేతనం రు. 194/- మాత్రమే ఉన్నది.

కాని ఇదే సమయంలోనే ఉక్కు ఫ్యాక్టరీ కార్మికుని వేతనం రు. 260/- ఆటో కార్మికుని వేతనం రు. 245/- బొంబాయిలోని జౌళి కార్మికుని వేతనం రు. 335/- ఉన్నాయి. దేశంలోని ఏ యితర కార్మికులకులేనంత ఎక్కువ వేతనం రైల్వే కార్మికునికి ముడుతున్నదని, రైల్వేకార్మికుడు మహాభోగాలు అనుభవించుతున్న ప్రత్యేక వర్గానికి చెందినవాడని రైల్వేబోర్డు చేస్తున్న బూటా ప్రచారం ఎంత అబద్ధమో దీనినిబట్టి బోధపడుతుంది.

అంతేకాదు సిమెంటు, బొగ్గు, జౌళి, ఉక్కు తదితర పరిశ్రమలలోని కార్మికులకు జీవనవ్యయ సూచి పెరుగుదలనుబట్టి డి. ఎ. దానంతటదే పెరుగుతుంది. కాని రైల్వే కార్మికులకు ఇతర కేంద్ర ఉద్యోగులవలెనే అట్టి సౌకర్యంలేదు. ప్రస్తుతంలో 8 నుండి 10 పాయింట్లు జీవనవ్యయ సూచి పెరిగితేనే డి. ఎ. పెరుగుతుంది. అంతకు తక్కువ అయితే పెరగదు. ధరలు పెరుగుతున్నకొలదీ నిజ వేతనాలు తరిగిపోతున్నాయి.

కార్మికుల వేతనాలు డి. ఎ. పెంచితే కార్మికులచేతుల్లో ఎక్కువ డబ్బు ఆడుతుందని వారి కొనుగోలు శక్తి పెరిగిపోతుందని, అందువలన ద్రవ్యోల్బణం హెచ్చిపోతుందని [illegible] ప్రచారకులు మరో కుంటి వాదన చేస్తున్నారు.

స్వార్థపర వర్గాల వత్తిడికి లొంగి ఇటీవల ప్రభుత్వం అన్ని నిత్య జీవితావసర సరుకుల, ధరలు పెంచింది. ప్రభుత్వం యిటీవల పంచదారపై మిల్లుయజమానులకిచ్చే రాయితీలు పెంచింది. బట్టల ధర పెంచింది. [illegible] మిల్లు యజమానులకు ఎక్సైజు సుంకాలను తగ్గించింది. భూస్వాములకు నిల్వదారులకు లాభించే విధంగా ఆహార ధాన్యాల ధరలు పెంచి, కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, మొదలైన నిత్య జీవితావసర వస్తువులపై పరోక్ష పన్నులు పెంచింది. ఇవన్నీ దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోవడానికి కారణం అవుతున్న విషయాన్ని ప్రభుత్వం కప్పిపుచ్చుతూంది. అంతకంటే ముఖ్యంగా వేల కోట్ల బ్లాక్‌మనీతో దోపిడీ వర్గాలు సరకులను నిల్వచేసి కృత్రిమ కొరత కల్పించి ధరలు పెంచివేస్తున్నవిషయాన్ని, మరుగు పరుస్తూంది, అధిక లాభాలకై దోపిడీ చేస్తున్న ఈ బ్లాక్ మనీ చిద్విలాసాలను అరికట్టడానికి బదులు కార్మికుల వేతనాల పెరుగుదలే ద్రవ్యోల్బణానికి కారణంగా చిత్రించి ప్రజలను మోసగించ జూస్తూంది.

రైల్వే కార్మికుల కోర్కెలు అంగీకరించాలంటే ప్రతి ఏటా రు. 500 కోట్లు అదనంగా వ్యయపరచాలని ఇంత భారాన్ని రైల్వేలు మోయలేవని ప్రభుత్వ ప్రచారకులు అంటున్నారు. ఇది యథార్థం కాదని రు. 300 కోట్లు మాత్రమే అదనపువ్యయం కాగలదని, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ జైలు నుండి చేసిన ప్రకటనలో తెలియ జేశారు. ఈ పెంపుదల ప్రాతిపదికపై తాము సమస్యా పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భారత రైల్వే వర్కర్సు ఫెడరేషన్ అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. ఎ. డాంగే, రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం రూపొందించిన డిమాండ్లను జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి దెబ్బ తీయకుండానే ఆమోదించవచ్చునని తెలియజేశారు. దేశంలోని గుత్త పెట్టుబడిదారులకు వివిధ రూపాలలో ఇస్తున్న నగదు సబ్సిడీలతో పోల్చితే రైల్వే ఉద్యోగుల మొత్తం కోరిన బిల్లు, బోనసు కలిపి చాలా తక్కువే కాగలదని స్పష్టంచేసి - ప్రభుత్వ ప్రచార బండారాన్ని బైట పెట్టారు.

రైల్వే కార్మికులకు జీతాలు ఇవ్వడానికి, దేశంలోని అశేష జనసామాన్యంకంటె వారు ఎక్కువ సుఖంగా జీవిస్తున్నారని చెప్పడానికి ప్రభుత్వం ఎన్నికల్లబొల్లి కబుర్లు చెప్పినా వాస్తవ విషయాలను ఎంత మాత్రం మరుగుపరచలేదు.

రాజ్యాంగం సవరణ బిల్లు ఆమోదం

వత్తిడిపై శాసనసభ్యుల రాజీనామాలను నిషేధిస్తూ

న్యూఢిల్లీ, మే 8

శాసన సభ్యులు బలవంతపు రాజీనామాలకు గురికాకుండా, రాజీనామా చేయడాన్ని నిషేధిస్తూ ప్రవేశపెట్టబడిన రాజ్యాంగంలోని 35వ సవరణ బిల్లు నేడు లోక్‌సభలో అత్యధిక మెజారిటీతో 318 ఓట్లతో ఆమోదించబడింది. ఒకే ఓటు వ్యతిరేకంగా వచ్చింది.

బిల్లును వెంటనే ఆమోదించాలని ప్రభుత్వం పట్టుబట్టడంతో అంతకు ముందు ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు. దీనితో ప్రతిపక్ష సభ్యులు కొద్దిమంది మాత్రమే మిగిలారు.

బిల్లును ప్రవేశపెట్టకుండా ప్రతిపక్షం సుమారు రెండు గంటలపాటు ప్రతిఘటించింది. ప్రతిపక్షాల ప్రయత్నం విఫలం అవడంతో బిల్లుపై చర్చను సోమవారం వరకు కొనసాగించవలెనందిగా కోరారు. కాని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య కాంగ్రెసు సభ్యులకు విప్ జారీ చెయ్యడంతో, బిల్లు సభ ఆమోదం పొందేవరకు కాంగ్రెసు సభ్యులు వుండి పూర్తిగా ఓటు చేశారు.

ప్రతిపక్షాలు వాకౌటు చెయ్యడంతో, బిల్లుపై చర్చ సభలోనే ముగిసింది. ఈ బిల్లు ప్రయోజనకరమైనదని ప్రతిపక్షాలు తెలిపిన విమర్శను న్యాయమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నామమాత్రంగా సమాధానం చెప్పి త్రోసివేశారు. సవరణ నోటీసులు ఇచ్చిన కాంగ్రెసు సభ్యులు సవరణ తీర్మానాలు ప్రవేశ పెట్టలేదు. బిల్లులోని క్లాజులను మూజువాణీ పద్ధతిలో అంగీకరించారు.

ఒకటో క్లాజుకు సంబంధించి ఆమోదించబడిన యీ అధికార సవరణ, రాష్ట్రపతి ఆమోదం పొందినతర్వాత చట్టం అవుతుంది.

రాజ్యాంగసవరణ బిల్లులోని ప్రతిక్లాజును, ఒకటో క్లాజు మినహా, హాజరైన సభ్యులలో మూడింట రెండువంతుల మంది బలపరచారు. ఈ క్రమం సందర్భంగా, ఇండిపెండెంటు సభ్యులు శ్రీ పి. జి. మవలంకర్, శ్రీ ఫతేసింహ్ ఘోడ్‌సాహెబ్ మాత్రమే హాజరయ్యారు. బిల్లులోని ప్రత్యేక క్లాజులకు వీరు మాత్రమే వ్యతిరేకంగా ఓటు చేశారు.

ప్రతిపక్షాలతోకలిసి వాకౌటులో పాల్గొన్న మవలంకర్, బిల్లు తృతీయ పఠనంలో పాల్గొనడానికి తిరిగి హాజరయ్యారు. బిల్లును త్వరగా ఆమోదించాలని ఆతురతతో వున్న కాంగ్రెసు సభ్యులు మవలంకర్‌కు పలుసార్లు అడ్డు తగిలారు. బలవంతంగా రాజీనామా చేయించే పద్ధతినుండి యీ బిల్లు రక్షణ కల్పించి నప్పటికీ, నాయ్యతా రహితమైన, వర్జైన చర్యలు అనుమతించని శాసనసభ్యులను తొలగించేందుకు ప్రజలకు మార్గం లేకుండా పోయిందని మవలంకర్ అన్నారు.

పార్లమెంటు ఉభయసభలు లేక రాష్ట్ర శాసనసభ సభ్యులు అందచేసిన రాజీనామాను స్పీకరుకాని లేక ఛైర్మన్ కాని ఆమోదించవలసిన అవసరాన్ని తెలుపుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 (3) (బి), 190 (3) కు యీ బిల్లులో సవరణ ప్రతిపాదించ బడింది.

విచారణ జరిపి, రాజీనామా ఇచ్ఛికంగా యివ్వలేదని స్పీకరుగాని, ఛైర్మనుగాని సంతృప్తి చెందితే ఆ రాజీనామాను అంగీకరించరాదని బిల్లులో పేర్కొనబడింది.

రైల్వేబోర్డు అధ్యక్షుని పత్రికా గోష్ఠి

న్యూఢిల్లీ, మే 8

రైల్వేలలో ప్రస్తుతం నెలకొనివున్న సామూహిక సమ్మె పరిస్థితిలో సబర్బన్ రైళ్లు మినహా 10 శాతం సాధారణ రైళ్లను నడిపామని రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ యం. యస్. గుజ్రాల్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు. 40 శాతం గూడ్సు బండ్లను నడపటం జరిగిందని అన్నారు.

మొత్తంమీద నేటి ఉదయం 8 శాతం ఉద్యోగులు మాత్రమే పనులకు హాజరు కాలేదని చెప్పుతున్నారు. రేపు మరిన్ని రైళ్లను నడుపుతామని అన్నారు. అనుకున్న దానికంటె పరిస్థితి మెరుగ్గావుందని అన్నారు.

బొంబాయి మినహా, మరికొన్ని ప్రాంతాలలో పరిస్థితి మెరుగవుతున్నదని అన్నారు.

దక్షిణ రైల్వేలో మూడురోజుల క్రితం వున్నపరిస్థితికంటె ఇప్పుడు బాగుందని చెప్పారు.

మే 6 నాటి రైళ్లు, గూడ్సు బండ్లు నడపటం సంతృప్తికరంగా వున్నాయన్నారు.

పలుచోట్ల బంద్

విజయవాడ, మే 8

వామపక్ష పార్టీల పిలుపు మేరకు దేశ వ్యాపితంగా జరిగిన మే 8 బంద్ వార్తలు కొన్ని యింకా విశాలాంధ్ర కార్యాలయానికి అందుతున్నాయి.

వరంగల్‌లో

మే 8వ తేదీన కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల పిలుపు మేరకు వరంగల్ రైల్వేస్టేషన్ వద్దనుండి ఒక ఊరేగింపు, హనుమకొండ చౌక్ నుండి మరో ఊరేగింపు బయలుదేరి బహిరంగసభ జరిగిన పోతన్న మైదాన్‌కు సాయంత్రం 7 గంటలకు చేరాయి.

బహిరంగ సభకు శ్రీ కోకల రాజిరెడ్డి (జిల్లా రైతు సంఘ అధ్యక్షులు), శ్రీ వి. అళయ్య (మార్క్సిస్టుపార్టీ) అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు యస్. మోహన్‌రావు, ఎం. కృష్ణమూర్తి, యం. కాళిదాస్, యస్. రాజనారాయణ, టి. వెంకట్రాములు, మార్క్సిస్టు పార్టీకి చెందిన బి. రాజన్న, రాజేశ్వర్, జి. అచ్చయ్య, శంకరయ్య, బ్యాంకు ఉద్యోగుల పక్షాన శెట్టి, యింకా యం. జగన్నాథం ప్రసంగించారు. సభకు 3000 మంది హాజరయ్యారు.

కల్యాణదుర్గంలో

జాయింటు కమ్యూనిస్టు సమితి విద్యార్థి యువజన సమాఖ్య పిలుపు నందుకుని కల్యాణదుర్గంలో ఈనెల 8వ తేదీ ఉదయం 8 గం॥ నుండి మధ్యాహ్నం 12గం॥ వరకు అంగళ్ళు హోటళ్ళు మూసివేసి హర్తాళ్ పాటించబడినది.

సాయంత్రం 5 గంటలకు చౌకులో అధిక ధరలను నిరసిస్తూ బహిరంగసభ జరిగినది. సభలో విద్యార్థి యువజన నాయకులు శ్రీ ప్రకాష్, ఆర్. కె. బాషా శ్రీ పి. యస్. శర్మ ప్రసంగించారు.

జనగామలో

వరంగల్‌జిల్లా జనగామలో కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీల ఆధ్వర్యాన సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

పట్టణంలోని వ్యాపారసంస్థలు, హోటళ్లు, మిల్లులు, సినిమాహాళ్లు మూసివేశారు.

మధ్యాహ్నం ఒంటిగంటకు చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన రైతులు, వ్యవసాయ కార్మికులు, హమాలీలు, రిక్షావర్కర్లు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో శ్రీ ఆర్. మల్లారెడ్డి (కమ్యూనిస్టు) శ్రీ ఎ. నర్సింహారెడ్డి (సభ్యులు) అగ్రభాగాన నడిచారు. తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించిన అనంతరం అక్కడే బహిరంగసభ జరిగింది.

సూళ్ళూరుపేటలో

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన మే 8 హర్తాళ్ జయప్రదంగా జరిగింది. [illegible] ప్రజలు ప్రదర్శనగా వెళ్ళి తహసిల్దార్‌కు మెమోరాండం యిచ్చారు. జాయింటు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. కోదండరామయ్య నాయకత్వం వహించారు. మన్నారుపోలూరు, [illegible] గ్రామ కమ్యూనిస్టు కార్యకర్తలు హర్తాళ్ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

చీరాలలో

మే 8న అధికధరలకు నిరసనగా జరిగిన హర్తాళ్ సందర్భంగా సీరాం గోపాల ఫాక్టరీ ముందు పేరాల పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ కొటరాములు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సభలో శ్రీ ఎల్లప్రోలు సాంబయ్య శ్రీ కట్టా గోవిందరావు శ్రీ పెద్ది అంజయ్య ఆర్. యస్. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు.

ఆత్మకూరులో ఊరేగింపు

కర్నూలుజిల్లా, నందికొట్కూరు తాలూకా ఆత్మకూరులో మే 8వ తేదీన హర్తాళ్ సందర్భంగా 100 ఎడ్లబండ్లు, 60 ఒంటెద్దు బండ్లు 200 సైకిళ్ళు, ప్రదర్శనలో పాల్గొన్నాయి. ప్రదర్శకులు డిప్యూటీ తహసిల్దార్‌కు మెమోరాండం యిచ్చారు.

గిద్దలూరులో

ప్రకాశంజిల్లా గిద్దలూరులో దుకాణాలు, హోటళ్ళు అంగళ్ళు, కొన్ని కార్యాలయాలు మూసివేయడం జరిగింది.

సాయంత్రం 5 గంటలకు ఊరేగింపు అనంతరం బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ సింహం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు సూర్య పద్మావతి, యస్. వారణాసి, సుబ్బారావు, నాగయ్య, కె. రంగస్వామి, దాశరథి, నారాయణ, పి. సుబ్బారెడ్డి, ప్రభృతులు ప్రసంగించారు.

పిడుగురాళ్ళ

పల్నాడు తాలూకా పిడుగురాళ్ళలో కమ్యూనిస్టుపార్టీ, యువజనసంఘం ఆధ్వర్యాన అధికధరలకు నిరసనగా బంద్ జరిగింది.

సూర్యాపేట

నల్లగొండజిల్లా సూర్యాపేటలో వామపక్ష, ప్రజాతంత్రపార్టీల పిలుపుమేరకు ధరల నిరసనగా పూర్తి హర్తాళ్ జరిగింది. పట్టణంలో షాపులు, హోటళ్ళు, బ్యాంకులు పూర్తిగా మూసివేశారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, స్థానిక ట్రేడ్‌యూనియన్ల నాయకత్వంలో సుమారు 2000 మందితో ఊరేగింపు జరిగింది.

పోలవరం

పశ్చిమగోదావరిజిల్లా పోలవరంలో కమ్యూనిస్టుపార్టీ పిలుపుమేరకు షాపులు, హోటళ్ళు, సినిమా షాపులు, మంగలి షాపులు పూర్తిగా బంద్ చేసి, అధిక ధరలకు నిరసన తెలిపారు.

గూడూరు

నెల్లూరుజిల్లా గూడూరులో కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీల నాయకత్వాన బంద్ జరిగింది.

పట్టణ జనసంఘ కార్యకర్త కమ్మిటి వెంకట సుబ్బయ్య, మరికొంతమంది బంద్ వ్యతిరేక ప్రచారం చేసినా, బంద్ పూర్తిగా జయప్రదం అయింది. ఇక్కడవున్న మైకా ఫ్యాక్టరీలు కూడా మూసివేశారు.

యాడికిలో

యాడికి పట్టణంలో హర్తాళ్ సందర్భంగా ఈ నెల 8న దుకాణాలు, హోటళ్లు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూత వేయబడ్డాయి. హర్తాళ్‌ను జయప్రదం చేయటంలో కమ్యూనిస్టు నాయకులు, శ్రీయుతులు పి. అశ్వత్థనారాయణరెడ్డి, పెద్దకొట్ల నారాయణస్వామి తదితరులు కృషి చేశారు.

తిరిగి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 8

రైల్వే ఉద్యోగుల డిమాండ్లపై రైల్వే మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రాతో చర్చలు పునరుద్ధరించుటకు సిద్ధంగా వున్నట్లు ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ నాయకులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలియజేశారు. అవసరమైతే జైలులోనే చర్చలు ప్రారంభించ వచ్చునని సూచించారు.

నిన్న రైల్వే మంత్రికి వ్రాసిన లేఖలో ఫెర్నాండెజ్ పై విధంగా సూచించారు.

ఫెర్నాండెజ్ లేఖను ఎ.ఐ.ఆర్.యమ్.ఎఫ్. నేడు విడుదల చేసింది. "వెంటనే చర్చలు ప్రారంభించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. మమ్ములను విడుదల చేయడానికి ఏమైనా అభ్యంతరం వున్నట్లయితే, తిహార్ జైలులోనే చర్చలు ప్రారంభించవచ్చును. ఇందుకు కార్యాచరణ కమిటీలోని నా సహచరులకు ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్న విషయంలో నాకెలాంటి సందేహంలేదు" అని ఫెర్నాండెజ్ తమ లేఖలో వ్రాశారు.

"ఇప్పటికైనా మనం కలిసి కూర్చొని, చర్చించి సమస్యను పరిష్కరించుకుందాం" అని తెలియజేశారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో రాజకీయ దురుద్దేశ విధానాలకు తావులేదన్న మీ అభిప్రాయంతోపాటు నేనుకూడా ఏకీభవిస్తున్నాను.

"అయితే ప్రస్తుతం మా పోరాటం రాజకీయ నిర్హేతుకమైనది కాదు. మా పోరాటం అంతా వేతనాలు, బోనస్, పనిగంటలు, ట్రేడ్ యూనియన్ హక్కులు, ఉద్యోగ భద్రత తదితరాల మీదనే" అని పేర్కొన్నారు. ఈ సమస్యలపై చర్చించి, దేశాన్ని, రైల్వే సిబ్బందిని దీర్ఘకాలిక బాధలనుండి విముక్తి చేద్దామని తెలియజేశారు.

రైల్వే ఉద్యోగుల డిమాండ్లపై చర్చలు జరుపుతూ రైల్వేమంత్రి ఎన్నడూ గట్టిగా ప్రయత్నించ లేదని శ్రీ ఫెర్నాండెజ్ విమర్శించారు.

సంప్రదింపులను పునరుద్ధరించి, పరిష్కారాన్ని ప్రోత్సహించాలి నా సంపూర్ణ సహకారం [illegible] అరెస్టు అయిన వారిని విడుదల చేసి చర్చలు ప్రారంభించాలని శ్రీ ఫెర్నాండెజ్ తెలియజేశారు.

"సమ్మె సన్నాహాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొనే 13 మంది సభ్యులుగల కార్యాచరణ కమిటీ తరుపున 10 మంది సభ్యులు అరెస్టు అయివున్నారు. అందుచేత నిర్ణయాలు తీసుకోవటానికి నాకు సమ్మతి కోరటంలో అర్థం లేదు" అని పేర్కొన్నారు.

తొలి లేఖ వ్రాసిన తరువాత కొద్ది గంటలకే మరో లేఖను ఫెర్నాండెజ్ రైల్వే మంత్రికి వ్రాశారు.

రైల్వే ఉద్యోగుల డిమాండ్లను అంగీకరించడానికి 300 కోట్లకంటె మించి ఖర్చు కాదని తెలిపారు. ఈ 300 కోట్ల మేరకు ప్రభుత్వం అంగీకరించదలుచుకుంటే దాని ప్రాతిపదికగా సమస్యాపరిష్కారానికి సిద్ధంగా వున్నామని చెప్పారు.

మద్రాసు, మే 8

హరిజనుల "సమస్యల"పై ఒక కొత్త పార్టీ ఏర్పాటు చేయబోతున్నానని ఇటీవలనే తమిళనాడు మంత్రివర్గం నుండి తొలగింపబడిన శ్రీమతి సత్యవాణి ముత్తు నేడిక్కడ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

మే 10న ప్రదర్శన

కార్మిక సంఘాల పిలుపు

కలకత్తా, మే 8

రైల్వే కార్మికుల పోరాటానికి సంఘీభావంగా మే 10న ప్రదర్శనకు వామపక్ష ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయి. ఎ.ఐ.టి.యు.సి., సి.ఐ.టి.యు., యు.టి.యు.సి., హెచ్.ఎం.ఎస్., టి.యు.సి.సి. సంయుక్తంగా యీ పిలుపునిచ్చాయి.

ఖరగ్‌పూర్‌లో 20 వేల మంది సమ్మె

ఖరగ్‌పూర్ రైల్వేవర్కుషాపులో 20 వేల మందికార్మికులు సమ్మెలో పాల్గొన్నట్లు ఎ.ఐ.టి.యు.సి. నాయకత్వానగల భారత రైల్వే వర్కర్సు ఫెడరేషన్ నాయకులు తెలియ చేశారు.

విశ్వనాథన్ అరెస్టు

భారత రైల్వే వర్కర్సు ఫెడరేషన్‌కు చెందిన కొందరు నాయకులు శ్రీ విశ్వనాథన్‌తోసహా అరెస్టు చెయ్యబడ్డారు.

కంచరపాలెం వర్కుషాపు, నాదియాలోకో షెడ్‌లో కూడా పూర్తిగా సమ్మె జరిగింది.

కలకత్తాలోని యితర ఆఫీసులలో, వర్క్‌షాపులలో ఉద్యోగులు, సబర్బన్ నుండి వచ్చే ఉద్యోగులు కూడా పనులకు గైరుహాజరయ్యారు.

అధికారులు పెద్దఎత్తున అణచివేత చర్యలకు తలపడినప్పటికీ సమ్మె చేస్తున్న రైల్వే కార్మికులలో పట్టు ఏమాత్రం సడల లేదు.

సమ్మెకు సంఘీభావంగా ఎ.ఐ.టి.యు.సి. పశ్చిమ బెంగాల్ కమిటీ, యువజన సమాఖ్య కలకత్తాలోని వివిధ ప్రాంతాలలో అనేక వీధి సమావేశాలు నిర్వహించాయి.

గోపాల్ బెనర్జీ అభినందనలు

ఒకప్రక్క ప్రభుత్వ అణచివేత చర్యలను, మరొకప్రక్క సంప వ్యతిరేకశక్తుల దాడులను ఎదుర్కొని సమ్మె కార్యాచరణను జయప్రదం చేయటంలో ఐక్యత ప్రదర్శించిన పశ్చిమబెంగాల్ రైల్వే కార్మికవర్గానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ ఒకప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

తప్పుడు అంకెలు

శ్రీమతి పార్వతీ కృష్ణన్ విమర్శ

న్యూఢిల్లీ, మే 8

రైల్వే సమ్మె పరిస్థితిపై ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రభుత్వం తప్పుడు లెక్కలను ప్రచురిస్తున్నదని జాతీయ సమన్వయ కమిటీ నాయకురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ నేడు విమర్శించారు.

తాజా పరిస్థితి గురించి అధికారులు విడుదల చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

దక్షిణాదిన పరిస్థితి మెరుగౌతున్నదని అధికారులు ప్రకటిస్తున్నారు. మాకు సంబంధించినంతవరకు మామూలు పరిస్థితి అంటే, సమ్మె పూర్తిగా విజయవంతమైందని అర్థం అని ఆమె అన్నారు.

స్టేషన్ మాస్టరుపై కాంగ్రెసువారి దౌర్జన్యం

ఢిల్లీ డివిజన్ బిలాసియా స్టేషన్‌లో కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ ప్రదీప్ పటేల్ నాయకత్వాన కాంగ్రెసు కార్యకర్తలు స్టేషన్ మాస్టర్‌పై దౌర్జన్యానికి తలపడినట్లు, ఆయన తీవ్రంగా గాయపడినట్లు ఉద్యోగులు తెలియ చేశారు.

మరో కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ సోమేర్ మిశ్ర, యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ [illegible] సీల్దా స్టేషన్‌లో ఉద్యోగులను బెదిరించారు.

విద్యార్థి, యువజన సమాఖ్యల తోడ్పాటు

న్యూఢిల్లీ, మే 8

అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్‌ల ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు చంద్రప్పన్, అతీష్ [illegible] ఒక సంయుక్త ప్రకటనలో రైల్వే సమ్మెకు పూర్తి తోడ్పాటును తెలియజేశారు. రైల్వే పనివారికి ఏ రూపంలో తోడ్పాటు అవసరమైతే ఆ రూపంలో తోడ్పాటు నివ్వవలసిందిగా యువజన, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

రైల్వే కార్మికుల సమ్మెకు తోడ్పాటు

విజయవాడ, మే 9

మే 8వ తేదీనుండి ప్రారంభించిన నిరవధిక సమ్మె జయప్రదంగా ఐక్యంగా సాగించినందుకు తంతి తపాలా ఉద్యోగుల సంయుక్త పోరాట సమన్వయ కమిటీ అధ్యక్షులు పి. రామమూర్తి అభినందనలు తెలిపారు. రైల్వే బోర్డు, రైల్వే మంత్రి అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాన్ని, బోర్డు దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమస్యకు పరిష్కారం కలిగేవరకు తంతి తపాలా ఉద్యోగులు తోడ్పాటునిస్తారని రైల్వే కార్మికులకు తమ సానుభూతిని తెలియజేశారు.

రైల్వే కార్మికుల సమ్మె సమర్థనీయం

'ఎందువలన'?

1) ప్రయివేటు రంగంలోను, ప్రభుత్వ రంగంలోను గల పరిశ్రమలలో యిస్తున్న బోనస్ రైల్వే కార్మికులకు నిరాకరించబడింది. తమకు కూడ బోనస్ యివ్వాలని రైల్వే కార్మికులు కోరుతున్నారు.

2) చౌక డిపోలు పెట్టాలని, వాటిద్వారా ఆహారపదార్థాల సరఫరాకు గ్యారంటీ చెయ్యాలని కోరుతున్నారు.

3) ఇతర కేంద్ర పరిశ్రమలతోపాటు సమంగానే వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నారు.

4) నాయకులను విచక్షణా రహితంగా అరెస్టుచేసి సంప్రదింపులు కొనసాగడానికి ఆటంకం కలిగించారు.

రైల్వేలో ప్రబలివున్న లంచగొండితనాన్ని, అనవసరఖర్చును రూపుమాపితే కార్మికుల కోర్కెలను తీర్చడానికి కావలసినంత ధనం లభిస్తుంది.

నాయకులను తక్షణమే విడుదల చేసి సంప్రదింపుల ద్వారా పరిష్కారాన్ని సుగమం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పి. కె. కుమారన్, (అధ్యక్షులు)

జోశ్యభట్ల సత్యనారాయణ,

(ప్రధాన కార్యదర్శి దక్షిణ మధ్య రైల్వే వర్కర్సు యూనియన్.)

రైల్వే సమ్మె

(1వ పేజీ తరువాయి)

నికి సమ్మెవల్ల హాజరు కాకపోవడంతో క్లియరింగ్ హౌస్‌ను నిన్న మూసివేశారు. అయితే యీరోజు ఒక క్లియరింగ్ హౌస్ వుంటుందని అధికారులు తెలిపారు.

ఢిల్లీలో పరిస్థితి

ఢిల్లీ మెయిన్, న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లలో సమ్మె పరిస్థితిలో మార్పు రాలేదు.

అయితే ఢిల్లీకి ఫ్రాంటియర్ మెయిల్, దక్షిణ ఎక్స్‌ప్రెస్, ముస్సోరీ ఎక్స్‌ప్రెస్ లు వచ్చాయి.

ఉద్యోగుల హాజరు సంఖ్యను అధికార వర్గాలు తెలియచేయలేదు.

అయితే తుగ్లకాబాద్ డీజెల్ లోకోషెడ్‌లో 98 శాతం ఉద్యోగులు పనులకు హాజరు కాలేదు. ప్రాంతీయ సైన్యం లోకోషెడ్‌ను నిర్వహిస్తున్నది.

పంజాబ్‌లో

పంజాబ్ రాష్ట్రంలో రైళ్ళ రాకపోకలు యథావిధిగా వున్నాయని అధికార వర్గాలు చండీగఢ్‌లో తెలిపాయి.

కొన్ని రైళ్ళరద్దుచేసి సవరించిన టైంటేబుల్ ప్రకారం రైళ్ళు నడుస్తున్నాయని ప్రతినిధి అన్నారు.

అహ్మదాబాద్‌లో

సవరించిన కార్యక్రమం ప్రకారం రైళ్ళను నిర్వహిస్తున్నట్లు అధికార వర్గాలు అహ్మదాబాద్‌లో ప్రకటించాయి.

ఈ రోజు ఢిల్లీ జనతా, ఢిల్లీమెయిల్‌లు ఇక్కడనుండి బయలుదేరి వెళ్ళాయని అధికారులు చెప్పారు.

ఉద్యోగుల హాజరుసంఖ్య పెరిగిందని యీ వర్గాలు చెప్పాయి.

కలకత్తా ప్రాంతంలో

తూర్పు రైల్వేలోని సీల్దా, హౌరా డివిజన్ లలో స్థానిక రైళ్ళ నిర్వహణ మెరుగయిందని కలకత్తాలో అధికార ప్రతినిధి అన్నారు. నిన్న ఒక రైలుకూడా నడవలేకపోయింది, అయితే యీరోజు 14 రైళ్ళు నడిపామని ప్రతినిధి అన్నారు.

ఫిష్‌ప్లేట్ల తొలగింపు

ఫిష్‌ప్లేట్లు తొలగించినందువల్ల లక్ష్మీకాంతపూర్ సెక్షన్‌లో నిన్న రైలు సర్వీసులను రద్దు చేశారు.

అయితే మరమ్మతుల అనంతరం సర్వీసులను పునరుద్ధరించారు.

టెలి కమ్యూనికేషన్లను సైనిక ఇంజనీర్లు, టెక్నీషియనులు నిర్వహిస్తున్నారు.

క్యాబిను పనిచేయని స్థితి

సమ్మెలో కాబిన్‌మెన్ చేరటంతో సిటీ సెక్షన్‌లో అనేక కాబిన్‌లు పనిచేయటం లేదు.

రాజమండ్రిలో విశేష హాజరు

రాజమండ్రి, మే 9

రైల్వే కార్మికసమ్మెదృష్ట్యా రైల్వే కాలనీ, స్టేషన్ యార్డ్, గోదావరి రైల్వే స్టేషన్, బ్రిడ్జి, గూడ్సుషెడ్ మొదలగు ప్రాంతాలలో తాలూకా మేజిస్ట్రేట్ 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞను విధించారు.

రక్షణ నిబంధనల క్రింద ఇక్కడ అనేకుల రైల్వే ఉద్యోగులను అరెస్టు చేశారు.

సమ్మెలో అధికార లెక్కల ప్రకారం 148 మంది లోకో మెకానికల్ సిబ్బందికిగాను 141 మంది, లోకో రన్నింగ్ సిబ్బంది 518 మందికిగాను 416 మంది, ట్రాఫిక్‌లో మరొక్క 118 మందికిగాను 86 మంది పనులకు హాజరయ్యారు.

స్టేషన్ మాస్టర్ అరెస్టు

శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌మాస్టరును, రేణిగుంట బ్రాంచి రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి శ్రీ వరప్రసాదును [illegible] ఒక సైనికాధికారి అరెస్టుచేశారు.

అలాగే నాయకులను, ఇద్దరు రైల్వే కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

గుంతకల్ లాఠీఛార్జికి ఖండన

అనంతపురం, మే 9

గుంతకల్‌లోని బెంచికోటలవద్ద శాంతియుతంగావున్న రైల్వే కార్మికులపై యీ నెల 7వ తేదీన లాఠీఛార్జి చేయించిన సబ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి చర్యను ఒక ప్రకటనలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పి. కె. ఆదినారాయణరెడ్డి ఖండించారు.

"మధ్యాహ్నం పూట రైల్వేకార్మికులను, నాయకులను చుట్టుముట్టి, వారిని దెబ్బగొట్టారు. శాంతియుతంగావున్న వారిపైన లాఠీఛార్జి చేయడం సబ్‌ఇన్‌స్పెక్టర్ పాశవికత్వం. ఆయన అనర్హత జిల్లాసూపరింటెండెంటుకు తెలుసు" అని శ్రీ ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు.

సమ్మె విజయం

గుంతకల్‌లో సమ్మె నాటికి మూడవరోజు విజయవంతమయింది. సమ్మెకు ముందే రైల్వే కార్మికనాయకులను అరెస్టుచేయాలన్న పథకం విఫలమవడంతో అధికారులు కార్మికులను బెదిరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

పోలీసు అధికారుల అమానుష చర్యను ఖండిస్తూ దానిపై న్యాయవిచారణ జరిపించి, వెంటనే సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను బదిలీ చేయాలని రైల్వే ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

మచిలీపట్నంలో సమ్మె పరిస్థితి

మచిలీపట్నంలో 13 మంది లోకోమెన్ లకుగాను 11 మంది పనులకు గైరుహాజరయ్యారు.

నిన్న ఒక్క రైలు మాత్రమే బెజవాడ నుండి గుంటూరుకు వెళ్ళింది. 18 మంది ఎలక్ట్రిసిటీ కార్మికులకుగాను ఆరుగురే హాజరయ్యారు. ఒక బుకింగ్ క్లర్కును అరెస్టు చేశారు.

బిల్డింగ్ వర్కర్సు సంఘీభావం

రైల్వే కార్మికుల సమ్మెపట్ల విజయవాడ బిల్డింగ్ వర్కర్సు యూనియన్ కార్యవర్గం అత్యవసరంగా సమావేశమై సంఘీభావాన్ని తెలియచేసింది.

రైల్వే కార్మికుల న్యాయమైన డిమాండ్లపట్ల ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని సమావేశం ఖండించింది.

అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదలచేసి సంప్రదింపులను ప్రారంభించాలని సమావేశం ఆమోదించిన తీర్మానంలో డిమాండ్ చేశారు.

తంతి తపాలా ఉద్యోగులకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 9

మే 10 నుండి నిరవధిక సమ్మెకు పోటీ యూనియన్ ఇచ్చిన పిలుపును పాటించరాదని సమ్మెలో పాల్గొనరాదని అఖిలభారత తంతితపాలా ఉద్యోగుల యూనియన్ డివిజనల్ సెక్రటరీ శ్రీ బి. గోపాలస్వామి తమ సంఘ సభ్యులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 7న తమ యూనియన్ కార్యవర్గం అత్యవసర సమావేశం [illegible] సమ్మెలో [illegible] నిర్ణయించిందని అన్నారు.

ఆ తర్వాత [illegible] యూనియన్ సమ్మెకు పిలుపు ఇచ్చిందన్నారు.

సమ్మె పిలుపును ఖాతరుచేయక సమ్మెలో పాల్గొనరాదని కార్మిక వర్గ ఐక్యతను [illegible] శ్రీ గోపాలస్వామి కోరారు.

కె. ఆర్. కె. మోహన్ ప్రకటన

ఆంధ్రదేశీయ పోస్టల్ అకౌంట్స్ ఆఫీస్ యూనియన్ ఆంధ్ర సర్కిల్ బ్రాంచి కార్యదర్శి శ్రీ కె. ఆర్. కె. మోహన్ కూడా ఇదే విధంగా ప్రకటన చేస్తూ మే 10 సమ్మెలో పాల్గొనరాదని కోరారు.

పోటీ యూనియన్ ఇచ్చిన పిలుపువల్ల తంతి-తపాలా ఉద్యోగుల [illegible] ప్రతి సభ్యునికి పోస్టు ద్వారా తెలిపే అవకాశం లేనందున పత్రికా ప్రకటన చేస్తున్నానని ఆయన అన్నారు.

కెనడా ప్రభుత్వం రాజీనామా

అట్టావా, మే 9

పార్లమెంట్‌లో ఓటమి అనంతరం రాజీనామా చేస్తున్నట్లు కెనడా ప్రధాన మంత్రి పియర్ త్రుడో నిన్న రాత్రి ప్రకటించారు.

గవర్నర్ జనరల్‌కు రాజీనామా సమర్పించి సాధ్యమైనంత త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించవలసిందిగా త్రుడో సిఫార్సు చేశారు.

కామన్స్ సభలో నిన్న అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో త్రుడో మైనారిటీ లిబరల్ ప్రభుత్వం ఓడిపోయింది. బడ్జెట్‌పై కూడా ప్రభుత్వం ఓడిపోయింది.

జూలై 8 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరిగేవరకు త్రుడో ప్రధాన మంత్రిగా వుంటారు.

మిశ్రా ఆరోపణ

న్యూఢిల్లీ, మే 8

"రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగించటానికి, విద్రోహ చర్యలకు పాల్పడేందుకు" జరిపే ప్రయత్నాలను భగ్నం చేయవలసిందిగా రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా రైల్వే భద్రతా దళాలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో గందరగోళాన్ని సృష్టించటానికి కొన్ని సంఘవ్యతిరేక శక్తులు, జాతివ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

ఉద్యోగులకు బెదరింపు

సమ్మె సమయంలో రాని ఉద్యోగులు రేపు మధ్యాహ్నానికల్లా పనిలో చేరాలని లేదా సస్పెండ్ చేస్తామని శ్రీ మిశ్రా ఉద్యోగులను బెదిరించారు. తరువాత తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు

సస్పెన్షన్ వల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే చర్య తీసుకుంటామని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వాసపాత్రులైన ఉద్యోగులను ప్రమోట్ చేయటం ద్వారా కొత్తవారిని చేర్చుకోవడంద్వారా యీ ఖాళీలను భర్తీ చేస్తామని తెలియజేశారు.

12 మంది ఉద్యోగుల తొలగింపు

హైదరాబాద్‌లో 12 మంది ఉద్యోగులను తొలగించినట్లు, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ బి. కె. పూరి నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు అందులో ఎక్కువ మంది లాలాగూడ వర్క్‌షాప్‌కు చెందినవారు.

లాలాగూడ వర్క్‌షాపు మినహా జోన్ మొత్తంగా పరిస్థితి బాగానే వున్నట్లు ఆయన తెలిపారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Previous years Questions with Answers and Guides for: Part I. II; Executive Officers & P.W.D. Officers' Tests available. Prospectus free. Account Test Institute, 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

తణుకు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. 680/74-A2 Dt 6-5-74

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, తణుకు గ్రామ పంచాయితీ స్పెషలు అధికారిగారిచే, వారి అనుమతి పొందినవారు కాని 18-5-74 వ తేదీ సాయంకాలము గం. 4.00 వరకు యీ దిగువ ఐటములకు సీలు టెండర్లు తీసుకొనబడును గడువు మీరిన తర్వాత వచ్చు టెండర్లు మరియు దరావతులు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు టెండర్లకు సంబంధించిన షరతులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

ఐటమ్ నెం.	వివరములు.		చెల్లించవలసిన దరావతు.
1.	రూ. 45300/-ల విలువచేయు రోడ్ల పనులు సిమ్మెంటు ప్రయిపులు మరియు డి. బోరులు		నూటికి రు. 4.50 లు.
2.	6 సెం. గల ప్రవీణ లేక ఆరిస్టో-		
	వంపు హెడ్డులు	1 8 రేటు	
	1½" సైజు 'బి' క్లాసు హెవీ డ్యూటీ కళింగ కంపెనీ పైపు అడుగు	1 8 ,,	రు 100/-లు.
	పిల్లరు పాయింటు కిలాటీ స్పెషలు 'బి' క్లాసు లేక కళింగకంపెనీ	1 8 ,,	
	కప్లింగులు	,, ,,	
	మరల కోట	,, ,,	
3.	వాటరు సప్లయి మెటీరియల్స్		రు. 100/-లు.

(సం) కె. లక్ష్మీపతిరావు,
స్పెషల్ అఫీసరు

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించబడిన మార్గములో పాల సేకరణ కేంద్రములనుండి పాలను రవాణా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	మార్గము	రాను, పోను దూరము ఒక ట్రిప్పుకు సుమారు కిలోమీటర్లు
1.	పోలవరం - విస్సన్నపేట - పూరంపాలెం - [illegible] తిరువూరు.	133 కి. మీ.
2.	దూళిపూడి - కొల్లూరు.	77.[illegible] కి. మీ

గమనిక: దరావతు సొమ్ము కట్టని టెండర్లు అంగీకరించబడవు. మరియు దానిని గురించిన సవరింపులు చేయబడవు. 1వ రూటు [illegible] నుండి [illegible] మీదుగా తిరువూరుకు పొడిగించబడవచ్చును.

టెండరు ఫారములు, షెడ్యూలు, జనరల్ మేనేజరు, సంయుక్త పాల సరఫరా పథకము, విజయవాడవారి ఆఫీసులో రు 5-15 లు (అక్షరాల అయిదు రూపాయల పదిహేను పైసలు మాత్రము) చెల్లించి పొందవలయును. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు మరియు దానికొరకు చెల్లించబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారముతోపాటు 1. రూ. 1000/- (అక్షరాల వెయ్యి రూపాయలు మాత్రము) ప్రభుత్వ ఖజానాలో రివర్సు డిపాజిట్ల క్రింద జమచేసిన చలాను, 2. సాల్వెన్సీ సర్టిఫికేటు, 3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును జతపరచవలెను.

టెండర్లను ఎట్టి కారణములు తెలుపకనే రద్దు చేయుటకుగాని, అమ్ము గడువును, అందుకొను గడువును, తెరచుటకు నిర్ణయించిన గడువులనుగాని, మరల పేపరునందు ప్రకటించకయే పొడిగించుటకు జనరల్ మేనేజరు సర్వ హక్కులు కలిగియున్నారు

1. టెండరు ఫారములు అమ్ము గడువు తేది 24-5-74 సాయంత్రం 4-00 గంటల వరకు.
2. సీలువేసిన టెండర్లు అందుకొను గడువు తేది 25-5-74 సాయంత్రం 3.00 గంటల వరకు
3. టెండరు తెరచుటకు గడువు తేదీ 25-5-74 సాయంత్రం 4.00గంటల వరకు.

(సం.) కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు,
పాలపొడి కర్మాగారం,
విజయవాడ-3.

సంఘీభావ కార్యాచరణ

భారత కమ్యూనిస్టుపార్టీ పిలుపు

న్యూఢిల్లీ, మే 9

మొదటిరోజున సమ్మెను విజయవంతంగా నిర్వహించిన రైల్వే కార్మికులకు సంఘీభావంగా ప్రదర్శనలు, సభలు జరపవలసిందిగా పార్టీ శాఖలన్నింటికీ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం పిలుపిచ్చింది.

సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులకు సహాయంగా సంఘీభావ కార్యాచరణను నిర్వహించవలసిందిగా అన్ని కేంద్ర ట్రేడ్ యూనియన్లకు కార్యదర్శి వర్గం విజ్ఞప్తి చేసింది.

మొదటి రోజు సమ్మె విజయవంతంగా నిర్వహించబడినందుకు కార్యదర్శివర్గం హర్షం ప్రకటించింది.

ఆత్మహత్యా సదృశకరమైన వైఖరిని మార్చేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు, సమ్మెను విజయవంతం చేసేందుకు అన్ని పార్టీ శాఖలు కృషి చేయాలని కార్యదర్శివర్గం ఆదేశించింది

ప్రదర్శనలు, సభలు, సంఘీభావ చర్యలు నిర్వహించటం ద్వారా యావత్ శక్తిని వినియోగించి సమ్మె విజయానికి అన్ని పార్టీ శాఖలు కృషి చేయాలని కార్యదర్శివర్గం పిలుపిచ్చింది.

రైల్వే సిబ్బందికి డాంగే అభినందనలు

న్యూఢిల్లీ, మే 8

దేశవ్యాపితంగా సమైక్యంగా సార్వత్రిక సమ్మెను విజయవంతంగా ప్రారంభించినందుకు రైల్వే సిబ్బందిని శ్రీ డాంగే అభినందించారు. న్యాయ సమ్మతమైన డిమాండ్ల కోసం పోరాడాలన్న రైల్వే సిబ్బంది దృఢ సంకల్పాన్ని అరెస్టులు, పోలీసుల భయోత్పాత చర్యలు అణుమాత్రం సడలించలేకపోయాయని తెలియచేశారు.

రైల్వే ఉద్యోగుల చరిత్రలో ఏనాడూ యింత సుసంఘటితంగా, సమైక్యంగా, ఇంతటి నిర్ణయాత్మకంగా వారు వ్యవహరించడం జరగలేదని ఆయన అభివర్ణించారు.

రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం రూపొందించిన రైల్వే ఉద్యోగుల డిమాండ్లను, జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి దెబ్బ లేకుండానే ఆమోదించవచ్చును.

రైల్వే కార్మికుల డిమాండ్లను అంగీకరించకపోవటానికి ప్రభుత్వం సాకుగా చూపెడుతున్న ఆర్థిక సంక్షోభం, కార్మికుల వేతన డిమాండ్లవల్ల ఏమాత్రం ఏర్పడలేదు. ఈ సంక్షోభం పాలకపార్టీ [illegible] సృష్టించిందేనని విమర్శించారు.

దేశంలోని గుత్తపెట్టుబడిదార్లకు, తాబేదార్లకు ప్రభుత్వం నగదు సబ్సిడీలు, కేటాయింపులరూపంలోయిస్తున్న మొత్తంతో పోలిస్తే రైల్వే ఉద్యోగుల మొత్తం వేతన బిల్లు, బోనసు కలిపి చాలా తక్కువ, అని శ్రీ డాంగే స్పష్టపరిచారు. "నగదు సబ్సిడీలు యివ్వటంవల్ల బ్లాక్ మార్కెట్ పెరగటమేకాక, గుత్త పెట్టుబడి దారుల రహస్య విదేశీ డబ్బు నిల్వలు పెరిగిపోతాయి. అయితే వేతనాలు, బోనస్‌ల వల్ల కార్మికుల ఉత్పాదకశక్తి పెరగటానికి తోడ్పడుతుంది దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సుసంపన్నమౌతుందని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

ప్రతిష్ట కోసం ప్రాకులాడ వద్దని ప్రభుత్వాన్ని ఎ. ఐ. టి. యు. సి కోరింది.

దేశంలోని జాతీయ ట్రేడ్ యూనియన్లన్నీ సమావేశమై శ్రామిక వర్గ హక్కులకు, డిమాండ్లకు వ్యతిరేకంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న [illegible] దాడిని ఓడించటానికి దేశ వ్యాపితంగా శ్రామికవర్గ కార్యాచరణను ప్రారంభించే విషయాన్ని గురించి చర్చించాలని ఎ. ఐ. టి. యు. సి. విజ్ఞప్తి చేసింది.

తమిళనాడులో 1108 మంది అరెస్టు

తమిళనాడులో నిషిద్ధమైన ఆరోపణల క్రింద అరెస్టుఅయిన రైల్వే కార్మికుల సంఖ్య 1108 కి పెరిగిందని పోలీసు ఉన్నతాధికారి తెలిపారు.

అంతరంగిక భద్రతాచట్టంక్రింద నిర్బంధించినవారి సంఖ్య 24 కి పెరిగింది.

ఈ రోజు తెల్లవారుఝామున 2 గంటల నుండి ఉదయంవరకు మద్రాసు సెంట్రల్‌కు ఆరు రైళ్ళు వచ్చాయని అధికార్లు చెప్పారు.

నిన్న ఉదయం 11 గంటలకు రావలసిన జి టి ఎక్స్‌ప్రెస్ యీ రోజు ఉదయం మొట్టమొదట వచ్చింది.

నాలుగు స్థానిక రైళ్ళను నడిపినట్లు అధికార్లు అన్నారు.

కర్నాటకలో

బెంగుళూరు నగరంలో పనులకు హాజరైన రైల్వే సిబ్బంది సంఖ్య కొంత మెరుగయిందని ఏరియా ఆఫీసర్ శివస్వామి చెప్పారు.

డ్రైవర్లు, ఫైర్‌మెన్, ట్రైన్ ఎగ్జామినర్ల హాజరు నూటికి నూరుపాళ్ళు వున్నదని రన్నింగ్ సిబ్బంది హాజరు 50 శాతం వున్నదని ప్రతినిధి అన్నారు

మద్రాసునుండి ఆయిల్ స్పెషల్ గూడ్సు రైళ్లు ఎటువంటి ఆటంకం లేకుండా నడుస్తున్నాయని ఆయన అన్నారు.

కర్నాటక ప్రాంతంలో పరిమితం చేయబడిన రైళ్ళను నిర్వహించగలుగుతున్నామని దక్షిణ రైల్వే అధికారులు అన్నారు.

విశాఖలో కార్మికులపై బాష్పవాయువు

విశాఖపట్నం, మే 9

డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు పికెటింగ్ జరుపుతున్న రైల్వే ఉద్యోగులను చెదరగొట్టేందుకు నేడిక్కడ పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈరోజు వాల్తేరు స్టేషన్ నుండి రాయపూర్, పలాస, హైదరాబాద్‌లకు వెళ్ళే ప్యాసింజర్లు బయలుదేరి వెళ్ళాయి.

సూపరింటెండెంట్ కార్యాలయం ప్రాంతంలో 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను విధించారు.

కార్యాలయంలోకి సమ్మెదారులు ప్రవేశించేందుకు ప్రయత్నించిన సందర్భంగా బాష్పవాయువును ప్రయోగించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

నిన్న సమ్మెలో చేరని మార్షలింగ్‌యార్డు సిబ్బందిలో 60 శాతం యీ రోజు సమ్మెలో చేరారు.

అంజనేయులు అరెస్టు

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం అంజనేయులును యీ రోజు పోలీసులు అరెస్టు చేశారు.

బాష్పవాయువు ఘటన సందర్భంగా 15 మందిని అరెస్టు చేశారు. ఈ ప్రాంతాన్ని జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్‌లు వచ్చి చూసి వెళ్ళారు.

ప్రయాణీకులు లేని రైళ్ళు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 9

నేటి ఉదయం 10 గంటలకు చేరిన జి. టి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణీకులు చాల తక్కువమంది వున్నారు.

కిటకిటలాడే జి టి ఎక్స్‌ప్రెస్‌లో వంద మంది ప్రయాణీకులు వున్నారు. బెర్తులు ఖాళీగా వున్నాయి మద్రాసు వెళ్ళే జి. టి ఏడుగంటలు ఆలస్యంగాను, ఢిల్లి వెళ్ళే జి. టి 8½ గంటలు ఆలస్యంగాను విజయవాడనుండి బయలుదేరాయి

తక్కువ ప్రయాణీకులతో మద్రాసు - హౌరామెయిలు ఆరు గంటలు ఆలస్యంగా వచ్చింది. నేటి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం ఏడు రైళ్ళు మాత్రమే నడిచాయి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ వెళ్ళింది,

ఒక్కగూడ్సు రైలు కూడా కదలనిస్థితి

విజయవాడగుండా ఒక్క గూడ్సు రైలు కూడ నేడు కదలలేదని కార్మిక ప్రతినిధులు తెలిపారు.

నిన్న 40 గూడ్సులు నడిచాయని రైల్వే అధికారులు చేసిన ప్రకటన హాస్యాస్పదంగాను, వాస్తవ విరుద్ధంగాను వున్నదని వారు చెప్పారు.

మరికొంతమంది సమ్మెలో చేరిక

రైల్వే కార్మికులు మరికొంతమంది నేటి సమ్మెలో చేరారు.

డివిజనల్ కార్యాలయాలు చూసిన విశాలాంధ్ర విలేకరికి నిన్నటికన్నా తక్కువ మంది హాజరుకావడం కన్పించింది.

నిన్న డ్యూటీలకు హాజరైన ఎంప్లాయీస్ సంఘకు చెందిన కొంతమంది నేడు హాజరు కాలేదని కార్మిక ప్రతినిధులు చెప్పారు.

రాజమండ్రి పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తోడ్పాటు

సంప్రదింపులు జరపటానికి బదులు రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ వెంటనే అరెస్టయిన వారిని బేషరతుగా విడుదలచేసి సంప్రదింపులు జరపాలని రాజమండ్రి పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తీర్మానించింది.

రైల్వే కార్మికుల కోర్కెలు, వారి సమ్మెకు కౌన్సిల్ తోడ్పాటు ప్రకటించింది.

అరెస్టులు

రైల్వే ఉద్యోగులు శ్రీయుతులు బి. నాగేశ్వరరావు ఎం అప్పారావు ఎస్ లింగయ్య పి. పైడితల్లి, పి సూర్యారావు, టి. నాగేశ్వరరావులను నేటి ఉదయం అరెస్టు చేశారు.

సమ్మెలో గార్డులు చేరిక

రాజమండ్రి, మే 9

ఈ రోజు యిక్కడ 90 శాతానికి పైగా రైల్వే గార్డులు, యార్డు సిబ్బంది సమ్మెలో చేరారు. కొంతమంది పార్సెల్, గూడ్స్ బుకింగ్ క్లర్కులుకూడా నేడు సమ్మెలో చేరారు. సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది. నేడు గోదావరి స్టేషన్లు నిర్మానుష్యంగా వున్నాయి.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం ఖండన

రైల్వే కార్మిక నాయకుల అరెస్టులను ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం లైన్ స్టాఫ్, 4 వ తరగతి విజయవాడ శాఖ ఖండించింది.

శాంతియుత సంప్రదింపుల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, ప్రభుత్వ వైఖరి సరిగా లేదని పేర్కొన్నది.

బిట్రగుంటలో సమ్మె జయప్రదం

బిట్రగుంట, మే 8

బిట్రగుంటలో రైల్వేసమ్మె 95 శాతం జయప్రదమైంది. సమ్మె శాంతియుతంగా జరిగింది.

కార్మికుల అక్రమ అరెస్టులను సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ పి.వి. రావు ఒక ప్రకటనలో ఖండించారు.

భీమవరంలో

భీమవరంరైల్వేస్టేషన్‌లో అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ గదితప్ప మిగతా అన్ని ఆఫీసులు మూతపడ్డాయి. ఇంచు మించు అందరూ రైల్వే కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 16 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘీభావం

మద్రాసులోని రిజర్వుబ్యాంకు మూడవ తరగతి ఉద్యోగులు తమ ఆఫీసు ఎదురుగా ప్రదర్శన జరిపి రైల్వేకార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

తర్వాత రిజర్వుబ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ కార్యవర్గం సమావేశమై రైల్వే నాయకులను వెంటనే విడుదలచేసి, సంప్రదింపులద్వారా వివాదాన్ని పరిష్కరించాల్సిందిగా ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

హైదరాబాద్‌లో

రైల్వే ఉద్యోగుల నిరవధిక సమ్మె నేడిక్కడ రెండవ రోజు ప్రశాంతంగా ప్రారంభమైంది

నేటి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ లాలాగూడ వర్క్‌షాప్‌కు మొత్తం 3759 మందికిగాను 241 మంది హాజరైనట్లు రైల్వే అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఇదే వర్క్‌షాపుకు నిన్న 300 మంది హాజరయ్యారని తెలిపారు.

మెట్టుగడ్డ స్టోర్స్‌లో 451 మందికిగాను 104 మందిహాజరయ్యారు. రైల్వేనిలయంలో ఉద్యోగుల హాజరు పరిస్థితికూడా నిన్నటి కంటే ఏ మాత్రం మెరుగైనట్లు కనిపించటంలేదు.

మామూలుగా ప్రతిరోజూనడిచే 371పాసింజర్ రైళ్ళకుగాను నిన్న 155 రైళ్ళుమాత్రమే నడిచాయని రైల్వే అధికార ప్రతినిధి వెల్లడించారు.

షోలాపూర్, విజయవాడ డివిజన్‌లలో సమ్మె విఫలమైందని రైల్వే అధికార ప్రతినిధి తెలుపగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొత్తం మీద 33 శాతం ఉద్యోగులు పనులకు హాజరవుతున్నారని అన్నారు.

గుంతకల్లు డివిజన్‌లో సమ్మె ఉధృతి మూలంగా బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ఈ రోజు ఆరు గంటలు ఆలస్యమైందని, మిగతా రైళ్లు మామూలుగా నడుస్తున్నాయని తెలిపారు.

332 మంది అరెస్టు

రాష్ట్రం మొత్తంమీద ఈ రోజు వరకు 332 మందిని అరెస్టు చేయడం జరిగిందని అధికార ప్రతినిధి తెలిపారు.

ఇందులో 127 మందిని అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టం క్రింద, 73 మందిని దేశ రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించారు. మిగిలినవారిపై క్రిమినల్ కేసులు పెట్టారు.

సమ్మెపిలుపు ఖాతరుచేయకుండా డ్యూటీలకు హాజరయ్యారన్న పేరుతో 18 మంది "విధేయులకు" ఒక్కొక్కరికి రు. 50చొప్పున నగదు బహుమతి ప్రకటించారు.

టెలివిజన్ పిక్చర్ ట్యూబుల ఉత్పత్తి

రాజ్య సభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 6

బెంగుళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి శక్తిని విస్తృతం చేసినట్లు నేడు రాజ్యసభలో ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ తెలియ చేసారు.

దేశంలో టెలివిజన్ పిక్చర్ ట్యూబుల కొరత దృష్ట్యా 2 లక్షల పరికరాల ఉత్పత్తికి విస్తృత పరిచినట్లు తెలిపారు

శ్రీ జగత్‌సింగ్ ఆనంద్‌కు సమాధానం చెబుతూ టి. వి. సెట్లు తయారుచేసే వారికి ముఖ్యంగా చిన్న పరిశ్రమల వారికి ఆ పరికరాల కొరత వుందని ప్రభుత్వానికి తెలుసునని ఆమె అన్నారు.

ప్రయివేటురంగంలో ఇద్దరు పారిశ్రామిక వేత్తలకు 40 వేల ట్యూబుల తయారీకి పారిశ్రామిక లైసెన్సులు మంజూరు చేయబడ్డాయని మరొక ఇద్దరు పారిశ్రామిక వేత్తలకు అనుమతిపత్రాలు ఇవ్వబడ్డాయని ఆమె తెలిపారు.

చైనా సేనల సంచలనం వాస్తవం కాదు

[illegible] ప్రాంత సరిహద్దుల్లో చైనా సేనల సంచలనం పెద్దఎత్తున వున్నట్లు ఎట్టి ఆధారాలులేవని నేడు లోక్‌సభలో రక్షణ ఉత్పత్తులశాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా తెలియచేశారు.

లెవీ ధాన్యం ఇచ్చిన వారికే ఎరువులు

ఏలూరు, మే 9

ప్రస్తుత రబీ సీజన్‌లో లెవీ చెల్లించిన రైతులకే వచ్చే ఖరీఫ్ పంటకు ఎరువులు ఇవ్వబడునని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ జి కుమారస్వామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు,

ఈ జిల్లాలో 80 వేలటన్నుల బియ్యం సేకరించాల్సి వుందని, అందువల్ల మిల్లర్లు, రైతులు ధాన్యసేకరణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి కేంద్రోద్యోగుల సమ్మె

ఎస్. కె. వ్యాస్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 9

రేపటినుంచి "నిరవధిక సమ్మె" ప్రారంభించవలసిందిగా కేంద్రోద్యోగుల కాన్ఫెడరేషన్ కార్యాచరణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. వ్యాస్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రేపు ఉదయం 6 గంటలనుంచి సమ్మె ప్రారంభించవలసిందిగా కార్యాచరణసమితి పిలుపిస్తున్నదని ఈ మేరకు తన శాఖలకు సమితి సందేశాలు కూడా అందచేసిందని ఆయన తెలిపారు.

ప్రముఖుల భూ ఆక్రమణ కుంభకోణం

సొసైటీ అధ్యక్షునిపై హక్కుల తీర్మానం

న్యూఢిల్లీ, మే 8

ప్రముఖుల భూ ఆక్రమణ కుంభకోణానికి సంబంధించిన న్యూఫ్రెండ్స్‌కోపరేటివ్‌హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జగ్‌జిత్ సింగ్‌పై ప్రవేశపెట్టిన హక్కులతీర్మానాన్ని లోక్‌సభనేడు హక్కుల కమిటీకి నివేదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ వాజ్‌పాయ్ ప్రవేశ పెట్టారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కురాసిన లేఖలో డాక్టర్ జగ్‌జీత్‌సింగ్ పార్లమెంట్‌పై అభాండాలు వేశారని, యిది సభా హక్కుల ఉల్లంఘన కాగలదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

ప్రైవేట్ వ్యక్తులు రాసుకున్న లేఖలోని అంశాలు హక్కుల తీర్మానానికి ప్రతిపాదన కాగలవా ? అన్న అనుమానాన్నియస్. యన్. మిశ్రా (సిం) హరేన్‌ముఖర్జీ (కమ్యూ), షమీమ్ (ఇం) లు వ్యక్తం చేశారు. లేఖను అధికారపూర్వకంగా ధృవీకరించనిదే దీనిపై ముందుకుపోవటంమంచిదికాదని శ్రీ షమీమ్ అన్నారు.

ప్రత్యేక క్లాసుగా వాజ్‌పాయ్ తీర్మానాన్ని అనుమతిస్తున్నానని స్పీకర్ శ్రీ ధిల్లాన్ అన్నారు. ఆ తర్వాత సభ శ్రీ షమీమ్ అభ్యంతరంతో తీర్మానాన్ని ఆమోదించింది.

ఎస్ట్రెలా-శక్తి
దీని స్వరం మీ వీనుల్లో గింగురుమనే శక్తి
దీని వెలుగును మీరు స్వయంగా చూడగల శక్తి
ESTRELA
మీ ట్రాన్సిస్టర్ మరియు టార్చిలో ఎస్ట్రెలా-శక్తి యొక్క చమత్కారం చూడండి!
ఎస్ట్రెలా బ్యాటరీల శక్తి. బిందువులో సింధు వంటిది
ఎస్ట్రెలా బ్యాటరీస్ లి., బొంబాయి 400 019
CMEB-2-203 TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి., భవన రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెంబరు 3-JE 1 — 74-75 తేది 24—4—74

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు డి. భవన రహదార్ల శాఖ, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్, పి డబ్ల్యు డి.లో నమోదు చేయబడిన [illegible] ఉదహరించబడిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల వద్ద నుండి కోరబడుచున్నవి టెండర్లు ది 12—6—74 తేదీ సాయంత్రం 3.00 గంటల వరకు తీసుకొనబడును, అదే రోజున 3.30గంటలకు టెండర్లు తెరువబడును.

[illegible]	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము		[illegible]	[illegible]	[illegible]	[illegible]
		చలాను లేక బ్యాంకు డిమాండు డ్రాఫ్టు	బ్యాంకు గ్యారంటీ				
1.	మండపేట, కపిలేశ్వరపురం రోడ్డులో కిలో మీటరు 12/8 లో వంతెన పునర్నిర్మాణం	రూ 3000/-	రూ 2000/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) కాకినాడ	రూ. 103/.	2 మాసములు	మూడవతరగతి మరియు ఆపై తరగతి కంట్రాక్టర్లు

టెండరు పత్రములకొరకు దరఖాస్తులను ది 31—5—74 తేదీవరకు తీసుకొనబడును.

టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో "పి డబ్ల్యు III అదర్ రిసీట్స్" అను పద్దు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర జమకట్టి, చలాను, రిజిస్ట్రేషన్ తాలూకు [illegible] దరఖాస్తుతో కూడా పంపవలెను. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పై సుదహరించబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర జమకట్టి జతపరచినను ఆమోదించబడును.

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు ది 31—5—74 తేదీలోపున పంపినవారికి 5—6—74 నుండి ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రము 5.00 గంటలవరకు, సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు.డి, భవన రహదార్లశాఖ, కాకినాడవారి ఆఫీసులో టెండరు పత్రములు అమ్మబడును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపకోరువారు దరఖాస్తుతోపాటు 25 సెం మీ x 40 సెం. మీ కొలతలు కలిగిన పోస్టు కవరుపై సరియగు తపాలా బిళ్ళలను అంటించి, చిరునామా వ్రాసి, జతపరచవలెను. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైననూ చేరకపోయిననూ లేక ఆలస్యమైననూ సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యత లేదు. సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమునైననూ తెలుపవలసినపని లేకయే ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రములకొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

(సం.) టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి,
భవన రహదార్లశాఖ, కాకినాడ.

'మోడరన్ రూఫ్' 'మోడరన్ రూఫ్'

ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ రోజుల్లో
అకస్మాత్తు అగ్నిప్రమాదాల వల్ల తీరని నష్టం సంభవించవచ్చు

భయపడకండి ! ... దిగులు చెందకండి !! ... జాగ్రత్తపడండి !!!
మీ సేవకోసమే తయారవుతున్నాయి

మోడరన్ రూఫ్ ఆస్బెస్టాస్ డోర్యా రేకులు

వాటి లాభాన్ని పొందండి ! తయారుచేయువారు :
మోడరన్ రూఫింగ్స్ (ప్రై) లి: కాడిమళ్ళ, (వయా) నిడదవోలు, ప.గో.జిల్లా (ఆం.ప్ర.)

రేడియో

శనివారం మే 11
శక 1896 వైశాఖ 21

హైదరాబాద్ – ఎ

405.4 మీ. 7140 కిలో సై.

6.10 భక్తిరంజని: మీనాక్షి పంచరత్నం, పురందరదాస్ అన్నమాచార్య కృతులు: 7.30 సంగీత సుధ: 7.45 చిత్రసీమ: శ్రీవారి మావారు, సి. ఐ. డి. పుట్టినిల్లు - మెట్టినిల్లు, బందిపోటు: 8.20 పాకాల సావిత్రీదేవి: 1.10 చిత్రసీమ: బీదలపాట్లు, [illegible], బంగారు బాబు, అభిమానం, నేరము - శిక్ష, చదువుకున్న అమ్మాయిలు: 1.30 పాకాల సావిత్రీదేవి: 2.10 లలిత సంగీతం: 6.30 లలిత సంగీతం: 8.00 మీరు కోరిన పాటలు: 9.15 నాటిక 'విజయ వాడనుండి రిలే: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము: శ్రీ శే. పండిట్ ఎస్. ఎన్. రతన్ జంకర్ రికార్డులు: 11.04 సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం: శ్రీ వెంకటేశ్వర గద్యం, భజనలు: 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు): 11.45 గంధం శ్రీలత: వీణ: 1.20 చిత్రతరంగిణి: కన్నతల్లి, బీదలపాట్లు, మా యింటి కోడలు: 2.10 గంధం శ్రీలత: వీణ: 8.00 యువవాణి: శనివారం కార్యక్రమము సమర్పణ: విజయవాడ లలితకళా నికేతన్ మెంబర్లు: 9.15 ఇంటి దొంగ నాటిక, రచన: వి. హెచ్. వి. ఆర్. సుబ్బారాయశాస్త్రి: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము, శ్రీ శే. ఎస్. ఎన్. రతన్: జంకర్ రికార్డులు: 11.01 ప్రసార సమాప్తి.



[illegible]

ఒక్క మైకో సర్వీసు కేంద్రాలు మాత్రమే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును జాగ్రత్తగా చూచుటకు వలయు సాధనాలతో ఏర్పాటైనాయి అసలైన మైకో విడిభాగాలు డెలివరీ వాల్వులు నోజిల్‌లు మరియు ఫిల్టర్ ఇన్సర్ట్‌లు తనిఖీ అజమాయిషీ నిమిత్తం నిపుణులైన మైకో సుశిక్షితులైన టెక్నీషియన్లు మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపునుంచి అధిక ప్రయోజనం పొందండి

MICO
LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత
శ్రీ దుర్గా డీసిల్ హౌస్
గోపాల్ రెడ్డి రోడ్, గవర్నర్‌పేట,
విజయవాడ 520 002



ప్రేక్షక మహాశయులకు నమస్కారములు

తెలుగు తెరకు తొలిసారిగా నేను రామవిజేతా ఫిలింస్ వారి 'తులసి' చిత్రం ద్వారా పరిచయమవుతున్నందుకు మిక్కిలి సంతోషంగా వుంది తెలుగు తెరకు నేను క్రొత్త అయినా అనేక కన్నడ చిత్రములలో నటించి ప్రేక్షకుల ఆదరాభిమానాలను పొందగలిగాను చాలా అవార్డులు పొందాను.

నేను కన్నడంలో నటించిన అనేక ఉత్తమ చిత్రాలు తెలుగులో పునర్నిర్మించబడ్డాయి అవే పాలమనసులు, కళ్యాణమంటపం, శారద, ఇద్దరమ్మాయిలు. ఆ చిత్రాలలో నేను ధరించిన పాత్రలకు తెలుగులో సోదరీమణులు జమున, కాంచన, శారద, వాణిశ్రీలు ధరించారు.

ఇప్పుడు ఈ 'తులసి' చిత్రంతో మీ అభిమానాన్ని, ఆశీస్సులను ఆశిస్తున్నాను తులసి పాత్ర చాలా బరువైనది, క్లిష్టమైనది, నాకు నచ్చినది. నేను బాగా నటించగలనే నమ్మకం వుండి దర్శకులు శ్రీ బాబూరావు గారు ఎంతో శ్రద్ధాసక్తులు చూపి నాచే తులసి పాత్రను నటింప చేయించారు తొలిసారిగా తెలుగు తెరకు పరిచయం చేస్తున్నందుకు రామవిజేతా సోదరులకు కృతజ్ఞురాలను

తొలిసారిగా మీముందుకు వస్తున్న నా భవిష్యత్తు మీ ఆదరాభిమానాలపైనే ఆధారపడివుందని సవినయంగా మనవి చేస్తున్నాను

శెలవ్
మీ కల్పన

త్వరలో!

RAMA VIJETA FILMS

రామవిజేతా ఫిలింస్

తులసి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం కె. బాబూరావు
నిర్మాత కె.ఎ. ప్రభాకర్

భారతి సావిత్రి జి. వరలక్ష్మి బేబి సరళ, కల్పన (తెలుగు తెరకు తొలి పరిచయం)
ప్రభాకరరెడ్డి గుమ్మడి, రావుగోపాలరావు మాడా లకరం, అతిథినటులు జగ్గయ్య, రాజబాబు రాజనాల

కథ ఆధారం గుల్షన్ నందా సినిమా కథ కె బాబూరావు మాటలు పినిశెట్టి పాటలు ఆత్రేయ ఆరుద్ర దాశరథి సి నారాయణరెడ్డి కొసరాజు
సంగీతం ఘంటసాల నేపథ్య సంగీతం యస్ రాజేశ్వరరావు ఫొటోగ్రఫీ అన్నయ్య ఆర్ట్ & పబ్లిసిటీ ప్రభాకర్ నృత్యం వెంపటి సత్యం
లక్ష్మి ఫిలింస్ ఎడిటింగ్ ఆర్ హనుమంతరావు స్టూడియో ఏ.వి.యం, వాస, శారద

LAKSHMI PREMIER.

రేడియో సిలోన్‌లో విజయచిత్ర వారి సంధ్యారాగం కార్యక్రమములో ది 11-5-74 శనివారం మధ్యాహ్నం 3.15 గంటలకు దర్శకులు శ్రీ బాబూరావుగారి ప్రోగ్రాం: ది 18-5-74 శనివారం మధ్యాహ్నం 3-15 గంటలకు శ్రీ జగ్గయ్యగారి ప్రోగ్రాం వినండి.

రిక్షావాడు మీ అన్నయ్యా అని చెప్పుకోడానికి
చిన్నతనంగా వుంటుంది కదమ్మా!
అన్నయ్యా!
పోనీ లేమ్మా! కాలేజి దగ్గిర నిన్ను "చెల్లమ్మా" అని పిలవను లేమ్మా
అందర్ని పిలిచినట్లుగా "అమ్మాయిగారు" అని పిలుస్తాను

సీడెడ్: శ్రీ బలరామ్ పిక్చర్స్
చిత్తూరు జిల్లా: విజయ నిర్మల పిక్చర్స్
మైసూరు: నవయుగ పిక్చర్స్ సర్క్యూట్
అన్నపూర్ణా ఫిలిమ్స్ రిలీజ్

శ్రీ భాస్కర చిత్ర వారి
మనుష్యుల్లో దేవుడు
నిర్మాత: ఎ. పుండరీకాక్షయ్య దర్శకత్వం: బి.వి. ప్రసాద్
ANNAPURNA
Lalitha ADVT.

14 వ తేదీ రాత్రి 9.00 గం॥కు వివిధభారతిలో "మనుష్యుల్లో దేవుడు" చిత్రంపై నటరత్న, పద్మశ్రీ N. T. రామారావుగారిచే ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

ఆంధ్రుల అందరి అభిమాననటుని చలన చిత్ర చరిత్రలో
మరో మైలురాయి - కలికి తురాయి!
శ్రీ బాలాజీ చిత్ర
ఖైదీ బాబాయ్
దర్శకత్వం టి. కృష్ణ నిర్మాతలు టి. బాబుల్‌నాథ్, కె.వి. మహాదేవన్ సంగీతం
జె. లక్ష్మణరావు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004 R.No.1138/57